విలేకరులతో మాట్లాడుతున్న వి.రాంభూపాల్

విభజన చట్టం హామీల అమలు గడువు

మరో ఐదేళ్లు పొడిగించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

ప్రజాశక్తి-రాయదుర్గం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన హామీ చట్టం అమలు గడువును మరో ఐదేళ్లు పొడిగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. సోమవారం రాయదుర్గంలోని ఎన్జీవో హోంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయి 10 సంవత్సరాలు గడిచినప్పటికీ కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన సాయం పూర్తిగా అందలేదన్నారు. ప్రస్తుతం కేంద్రం, రాష్ట్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున విభజన హామీల చట్టం అమలు గడువును మరో ఐదేళ్లు పొడిగించాలని కోరారు. కొత్తగా ఏర్పడిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివద్ధికి ఉదారంగా నిధులు విడుదల చేయాలన్నారు. వర్షాభావం వల్ల వంట సాగు లేక గత వైకాపా ప్రభుత్వ హయాంలో రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్లు ఇవ్వలేదన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 25వేల రూపాయల ఆర్థిక సాయం అందించాలన్నారు. ప్రభుత్వాలు ప్రయివేటు, కార్పొరేట్‌ను ప్రోత్సహిస్తుండడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమేణ తగ్గిపోతుండడం ఆందోళన కలిగించే అంశం అన్నారు. కుటుంబాల వలస, ఆర్థిక పరిస్థితి, పెరుగుతున్న ధరలు, విద్యార్థులపై తీవ్ర ప్రభావాన్ని చూపాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికార్జున, నాయకులు నాగరాజు, సిపిఎం హీరేహాల్ మండల కార్యదర్శి లోకేష్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు బంగి శివ, కనేకల్ మండల కార్యదర్శి కోరి నాగరాజు, నాయకులు మధు, తిమ్మరాజు, నాగేంద్ర నాయక్, అంజి, హనుమంతు పాల్గొన్నారు.

174 రోజుల తర్వాత..!

- ఎట్టకేలకు నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం
- కొత్త ప్రభుత్వంలో తొలిసారిగా...
- ప్రజా సమస్యలు చర్చకొచ్చేనా..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ప్రతి 90 రోజుల్లోపు ఒక్కసారైన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరగాల్సి ఉంది. ఉమ్మడి అనంతపురం జెడ్పీ సమావేశం మాత్రం 174 రోజుల తరువాత మంగళవారం నాడు జరగనుంది. పాలకవర్గం, అధికారుల మధ్యనున్న దూరం కారణంగా సమావేశాలు సవ్యంగా జరగలేదు. ఈ ఏడాది జూన్ 17వ తేదీన సర్వసభ్య సమావేశ జరిగింది. ఆ తరువాత మార్చిలోపు మరో సమావేశం జరగాల్సి ఉంది. రకరకాల కారణాలను చూపి సమావేశాన్ని నిర్వహించకుండా ఉంటూ వస్తున్నారు. ముఖ్య పరిపాలణాధికారిగా ఐఎఎస్ ఉన్నప్పటికీ జెడ్పీ సమావేశీల నిర్వహణ తీరులో మార్పు కనిపించలేదు. ఇతర జిల్లాలో ఎన్నికల సమయంలోనూ సర్వసభ్య సమావేశాలు జరిగాయి. అనంతపురం జల్లాలో మాత్రం వాయిదాలు పడుతూనే వచ్చాయి.

సమస్యలు చర్చకొచ్చేనా..?

ఆరు మాసాల తరువాత జరుగుతున్న ఈ సమావేశంలోనైనా అన్ని రకాల సమస్యలకు చర్చకొస్తాయా లేక తూతూమంత్రంగానే ముగుస్తుందా అన్నది చూడాల్సి ఉంది. గత సమావేశ సమయంలో అంతా అప్పటి వైసిపి అధికారపార్టీకి చెందిన వారే సభ్యులుగా ఉంటూ వచ్చారు. ఒక జడ్పిటిసి మినహా అందరూ వైసిపి వారే ఉండేవారు. ఇక ఎంపిపిలు కూడా ఆ పార్టీవారే ఉండేవారు. ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ మినహా తక్కిన సభ్యులందరూ వైసిపికి చెందిన వారే ఉండేవారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలందరూ టిడిపికి చెందిన వారు గెలుపొందారు. ఇక జడ్పిటిసిలు, ఎంపిపిలు కూడా కొంత మంది వైసిపిని వీడి టిడిపిలో చేరారు. జెడ్పీలో ఇప్పటికి చూస్తే సభ్యుల్లో ఎక్కువ శాతం వైసిపికి చెందిన వారే ఉన్నారు. ఈ క్రమంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఏ రకంగా జరుగనుందన్నది ఆసక్తికరంగా మారింది. ఈసారి మంత్రుల సంఖ్య కూడా పెరిగింది. గతంలో ఉషచరణ్ శ్రీ ఒక్కరే మంత్రిగా ఉండేవారు. ఇప్పుడు ముగ్గురు మంత్రులున్నారు. వీరిలో ఎవరెవరు మొదటి సమావేశానికి హాజరవుతారో చూడాల్సి ఉంది.

సమస్యలు అనేకం

ఉమ్మడి జిల్లాలో ప్రజా సమస్యలు అనేకమున్నాయి. ఒకవైపు అతిసార, మరోవైపు జ్వరాలతోపాటు సీజనల్ వ్యాధులు అధికంగానున్నాయి. ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగానే ఉంటున్నాయి. కరువు పరిస్థితులు గతేడాది నుంచి కొనసాగుతూనే ఉన్నాయి. జూన్ ప్రారంభంలో మంచి వర్షాలు పడినప్పటికీ తరువాత నుంచి వర్షాభావమే కొనసాగుతోంది. అభివృద్ధి పనులు ఎక్కడివక్కడే అన్న చందంగా మారాయి. ఈ సమస్యల పరిష్కారానికి కొత్త ప్రజాప్రతినిధులు నేడు జరిగే జెడ్పీ సమావేశంలో ఏ రకంగా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

గ్రామస్తులకు సర్దిచెబుతున్న పోలీసులు

మలయనూరులో ఉద్రిక్తత

మాజీ ఎంపి రంగయ్యను అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి -కుందుర్పి

మండల పరిధిలోని మలయనూరు గ్రామం వద్ద సోమవారం ఉదయం నాడు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. టిడిపి గెలుపొందిన సందర్భంగా ఈ గ్రామంలో గత 20 రోజుల క్రితం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈసమయంలో వైసిపి, టిడిపి మద్దతుదారుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో వైసిపి మద్దతుదారుడు లక్ష్మీకాంత గాయపడ్డాడు. ఈ నేపథ్యంలోను ఆయన్న పరామర్శించేందుకు సోమవారం సాయంత్రం మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆ గ్రామానికి బయల్దేరాడు. తమ గ్రామంలో మాజీ ఎంపీ రావడానికి వీల్లేదంటూ తెలుగుదేశం శ్రేణులు గ్రామశివారులో అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ విషయం తెలుసుకున్న సిఐ నాగరాజు, పోలీసు సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. ఇరు వర్గాలకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం గ్రామంలో పరిస్థితి బాగాలేదని ఈ సమయంలో అక్కడికి వెళ్లడం మంచిది కాదంటూ మాజీ ఎంపీకి తెలిపారు. అయినా ఆయన వెళ్లేందుకు ప్రయత్నించడంతో బలవంతంగా ఆయన్ను అడ్డుకుని కళ్యాణదుర్గం తరలించారు. అక్కడ ఆయన్ను గృహ నిర్బంధం చేశారు. కాగా ప్రశాంతంగా ఉన్న గ్రామంలో రాజకీయ వివాదాలు నెలకొనడంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఎలాంటి ఘర్షణకూ తావులేకుండా చూడాలని మలయనూరు గ్రామస్తులు పోలీసులను కోరారు.

ఇంజినీరింగ్ కళాశాలల ఫీజులు ఖరారు

ప్రజాశక్తి-అనంతపురం

ఇంజినీరింగ్ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి కళాశాల ఫీజులను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిందని జెఎన్‌టియు ఇంజినీరింగ్ అధికారులు తెలియజేశారు. ఇందుకు సంబంధించి ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇంజినీరింగ్ కళాశాలలకు ఫీజులు ఈ విధంగా ఉన్నాయి. గుత్తి గేట్స్ ఇంజినీరింగ్ కళాశాలకు రూ.40వేలు, అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాలకు రూ.50,200, పివికెకె ఇంజినీరింగ్ కళాశాలకు రూ.40వేలు, ఎస్‌ఆర్ఐటి ఇంజినీరింగ్ కళాశాలకు రూ.49,100, రాప్తాడు ఎస్‌విఐటి ఇంజినీరింగ్ కళాశాలకు రూ.40వేలు, తాడిపత్రి సివి.రామన్ ఇంజినీరింగ్ కళాశాలకు రూ. 40వేలు, తాడిపత్రి ఇంజినీరింగ్ కళాశాలకు రూ. 52,400, పుట్టపర్తి సంస్కృతి ఇంజినీరింగ్ కళాశాలకు రూ.40వేలు, చిరంజీవి రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు రూ.40వేలుగా నిర్ణయించారు. ట్యూషన్, అఫిలియేషన్, మెడికల్, గేమ్స్ ఇతర ఖర్చులు ఇందులోకే రానున్నట్లు తెలిపారు. వసతి, రవాణా, మెస్, రీఫండబుల్ ఇతర ఫీజులు వీటిలో చేర్చలేదు.

పశువులకు చర్మవ్యాధి టీకా

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

మండల వ్యాప్తంగా పాడి రైతులు తమ పశువులకు చర్మవ్యాధి టీకా వేయించాలని పశు వైద్యాధికారి నవీన్‌కుమార్ సూచించారు. మండలంలోని పోలేపల్లి, వేపులపర్తి, బొమ్మగానిపల్లి, ముప్పల కుంట గ్రామాల్లో సోమవారం పశువులకు ఉచితంగా (ముద్ద చర్మవ్యాధి) ఎల్ఎస్‌డి టీకా కార్యక్రమం చేపట్టారు. వానాకాలంలో ఈ వ్యాధితో పశువులు రోజురోజుకీ క్షీణించిపోతాయన్నారు. కావున పశువులకు వ్యాధులు సోకకుండా ఈ టీకా వేయించుకోవడం ఉత్తమం అన్నారు. మండలంలోని పశువైద్య సిబ్బంది మూడు బృందాలుగా ఏర్పడి టీకా వేస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో రాబోయే రోజుల్లో టీకా వేస్తారని, ప్రతి పాడి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల గోపాల మిత్రలు, పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌తో భవిష్యత్తు నాశనం

ప్రజాశక్తి-గుత్తి

యువత ర్యాగింగ్ మత్తులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని పామిడి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎన్.రాజశేఖర్‌రెడ్డి సూచించారు. సోమవారం స్థానిక గేట్స్ పాలిటెక్నిక్ కళాశాలలో ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ర్యాగింగ్ చేసిన విద్యార్థులపై కేసులు నమోదు చేస్తామని తద్వారా వారి బంగారు భవిష్యత్తు నాశనమవుతుందనిహెచ్చరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గేట్స్ పాలిటెక్నిక్ కళాశాల కరస్పాండెంట్ వీకే. పద్మావతమ్మ, డైరెక్టర్ శ్రీవాణి, మేనేజింగ్ డైరెక్టర్ జి.రఘునాథ్ రెడ్డి, ప్రిన్సిపాల్ నరసింహులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలకు సకాలంలో పరిష్కారం

కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

వివిధ సమస్యలపై ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందించే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డీపీవో ప్రభాకర్ రావుతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుంచి 490 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి అర్జీనీ క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఈ విషయమై ప్రతిరోజు మానిటర్ చేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఈ - ఆఫీస్ ద్వారానే ఫైల్స్‌ను పంపే విధానం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఒ అశోక్ కుమార్ రెడ్డి, ఎస్‌డిసి శిరీషా, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారులతో సమస్యను తెలుసుకుంటున్న కలెక్టర్ వినోద్‌కుమార్

విరివిగా మొక్కల పెంపకం

కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో విస్తతంగా మొక్కల పెంపకం చేపట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ప్లాంటేషన్, ఎన్ఆర్ఈజిఎస్, కోర్టు కేసులు, రెడ్ క్రాస్ మెంబర్ షిప్, ఉద్యోగ విరమణ, ఎస్సీ, ఎస్టీ ప్రివెన్సెస్ ఆఫ్ అట్రాసిటీ యాక్ట్ తదితర అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టరేట్లో సోమవారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాంటేషన్ కార్యక్రమానికి సంబంధించి జిల్లాలో 10 లక్షలకు పైగా మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇప్పటివరకు ఇంకా 6 వేల మొక్కలు మాత్రమే నాటారని, ఇది వంద శాతం పూర్తి కావాలన్నారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి జిల్లా, మండల స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యక్రమాలను జరుపుకోవాలన్నారు. అన్ని శాఖల పరిధిలో వివిధ ప్రభుత్వ పథకాల గురించి క్లుప్తంగా తెలిసేలా పోస్టర్లను తయారు చేసి ఆవిష్కరించాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించి జాయింట్ కలెక్టర్ ఇన్‌ఛార్జిగా ఉంటూ ప్రతిరోజు కొన్ని కోర్టు కేసులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల జిల్లా, మండల అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ రెడ్ క్రాస్ జీవితకాల సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి వివరాలకు రెడ్ క్రాస్ సెక్రటరీ గోపికృష్ణ (ఫోన్ నెంబర్లు : 9849499788, 9666629797)ను సంప్రదించాలన్నారు. సామూహిక ఉద్యోగ విరమణ కార్యక్రమానికి సంబంధించి ఈనెల 31వ తేదీన ఉద్యోగ విరమణ చేసే వారి పెన్షన్ ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, సిపిఒ అశోక్ కుమార్ రెడ్డి, డిపిఒ ప్రభాకర్ రావు, ఎస్‌సిడిటి శిరీషా, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రతి ఒక్కరూ అమ్మపేరుతో మొక్క నాటాలి

ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుమ్మఘట్ట

ప్రతి ఒక్కరూ తమ అమ్మ పేరుమీ ఒక్కో మొక్కను నాటి సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని 75 వీరాపురంలో ఉపాధి హామీ పథకం కింద రోడ్డుకిరువైపులా మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 75 వీరాపురం నుంచి కేపీ దొడ్డి గ్రామం వరకూ దాదాపు 1200 మొక్కలు నాటినట్లు తెలిపారు. వీటిని సంరక్షిస్తే మూడు కిలోమీటర్ల మేర ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందన్నారు. అలాగే పాఠశాలల వద్ద మైదానాల్లో కూడా మొక్కలను నాటుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ తమ అమ్మ పేరుపై ఒక్కో మొక్కను నాటి ఎదిగే వరకూ అమ్మను చూసుకున్నట్టే చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రశేఖర్, ఎపిఒ సురేష్‌కుమార్, ఇఒఆర్‌డి సురేష్‌బాబు, ఎంఇఒ నాగమణి, ఎపిడి అసిస్టెంట్ దేవరాజ్, ప్లాంటేషన్ సూపర్‌వైజర్ దాదాఖలందర్, ఇసి అంజన్‌కుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు లావణ్య, దేవమ్మ, తిరుపాల్, శర్మాస్, రామాంజనేయులు, ఎపిఎం కళానాయక్, వెలుగు సీసీ కులశేఖర్‌ఫీల్డ్, సర్పంచి నాగరాజు, టిడిపి మండల కన్వీనర్ గిరి మల్లప్ప, నాయకులు కాలవ సన్నన్న, రంగస్వామి, సత్యనారాయణ, తిప్పేస్వామి, రామచంద్రారెడ్డి, సదాశివ, సిద్ధ లింగప్ప, చాకలి రామాంజనేయులు, ఉస్మాన్‌సాబ్, చిన్న కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

గ్రామదేవతకు పూజలు

గ్రామంలో వెలసిన మారెమ్మ అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతులు, ప్రజలను గ్రామదేవత చల్లగా చూడాలని కోరారు. సకాలంలో కురిసి పంటలు సవృద్ధిగా పండాలని గ్రామ దేవతను కోరుకున్నట్లు తెలిపారు.

మొక్కను నాటుతున్న కాలవ శ్రీనివాసులు

రాష్టాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం : కాలవ

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

ప్రస్తుత పరిస్థితుల్లో ఎపిని అన్ని విధాలుగా గాడిలో పెట్టడం సిఎం చంద్రబాబుతోనే సాధ్యమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే సోమవారం మండలంలోని జుంజురంపల్లిలో ఉచిత ఇసుక పాలసీని ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన ఇసుకను ఉచితంగా ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిఎం చంద్రబాబు మాట నిలుపుకొన్నారన్నారు. సిఎం చంద్రబాబు ఆదేశాలతో ఉచిత ఇసుక విధానం నేటి నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. ప్రజల ఆశలు, ఆంకాక్షలు నెరవేర్చేందుకు ఎన్‌డిఎ ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందన్నారు. వైసిపి హయాంలో కేవలం నగదు లావాదేవీలతోనే ఇసుక రీచ్‌లను నిర్వహించి అక్రమాలకు పాల్పడ్డారన్నారు. వైసిపి నాయకుల దోపిడీకి ఇసుక రీచ్‌లు నిలయాలుగా ఉండేవన్నారు. కూటమి ప్రభుత్వం ఇసుక నిల్వ చేసేందుకు, లోడింగ్ ఛార్జీ రూపేణా రూ. 195 కే ను టన్ను అందిస్తుందన్నారు. నగదు లావాదేవీలు లేకుండా పారదర్శకంగా డిజిటల్ లావాదేవీల ద్వారానే కొనుగోలు చేసేలా విధానాన్ని రూపొందించిందన్నారు. అక్రమాలకు ఆస్కారం ఇవ్వకుండా అధికారులు పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి వన్నూరుస్వామి, మైనింగ్ ఎడి నాగయ్య, డిప్యూటీ తహశీల్దార్ రఘు, పంచాయతీ కార్యదర్శి అశోక్, మండల కన్వీనర్ హనుమంతు, నాయకులు లచ్చన్న, సోమశేఖర్, ప్రసాద్, టంకశాల హనుమంతు, సీతారాములు, తిప్పేస్వామి, వీరేష్, హుస్సేన్, రవి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

రీచ్‌లో జెసిబితో ఇసుక లోడింగ్ చేస్తున్న ఎమ్మెల్యే కాలవ

'ఓరియంటల్ పాఠశాలకు అనుమతులు లేవు'..

తాడిపత్రి : రాష్ట్రంలో ఓరియంటల్ సెకండరీ పాఠశాలల (ఒఎస్ఎస్‌సి) నిర్వహణకు ఎలాంటి అనుమతులు లేవని ఎంఇఒ నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు సంబంధిత విద్యాసంస్థ మాయమాటలు నమ్మి మోసపోవద్దని కోరారు.

ప్రిన్సిపల్‌ని నియమించండి

అనంతపురం : ఎస్ఎస్‌బిఎన్ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలకు ప్రిన్సిపల్‌ను నియమించాలని కళాశాల విద్యార్థులు కలెక్టర్ వినోద్‌కుమార్‌ను సోమవారం కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ కళాశాలతోపాటు ఎయిడెడ్ కళాశాలలో ఐదేళ్ల నుంచి ప్రభాకర్‌రాజు కొనసాగుతున్నారన్నారు. ఆయన పదవీకాలం ముగిసినప్పటికీ ఆయన్నే కొనసాగిస్తున్నారన్నారు. ఎయిడెడ్ కళాశాలలో ప్రయివేటు సిబ్బంది ప్రిన్సిపల్‌గా కొనసాగించడం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయంపై గతంలోనే స్పందన కార్యక్రమంతోపాటు ఎస్‌కెయు విసికి కూడా ఫిర్యాదు చేశామన్నారు. వెంటనే ఎస్ఎస్‌బిఎన్ ఎయిడెడ్ కళాశాలకు ప్రభుత్వ సిబ్బందిని ప్రిన్సిపల్‌గా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్-ఎస్‌బిఎన్ విద్యార్థులు అభి, బాలు పాల్గొన్నారు.

కౌలురైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగారెడ్డి, బాల రంగయ్య

ప్రజాశక్తి-వజ్రకరూరు

యజమాని సంతకం నిబంధనను తొలగించి కౌలు రైతులందరికీ సిసిఆర్‌సి కార్డులు పంపిణీ చేయాలని కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగారెడ్డి, బాల రంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఉరవకొండలోని కౌలు రైతుసంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 70శాతం మంది కౌలు రైతులు భూమిని సాగు చేస్తున్నారన్నారు. వీరందరూ వేరే వృత్తులకు వెళ్లలేక దళిత, వెనుకబడిన తరగతుల కులాల్లో భూమిలేని పేదలందరూ కౌలు సాగు చేసుకుంటూ కుటుంబ పోషణ చేసుకుంటున్నారన్నారు. వీరందరికీ సిసిఆర్‌సి కార్డులు ఇవ్వాలన్నారు. అంతేగాకుండా కౌలు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకులో పంట రుణాలు ఇవ్వాలని, కులాలతో సంబంధం లేకుండా భూమి లేని ఓసి రైతులకు రైతు భరోసా ఇవ్వాలని, హెచ్ఎల్‌సి, హంద్రీనీవా, జిబిసి కింద ఉన్న కాలువల్లో ఉపాధి హామీ పథకం ద్వారా పూడికతీత పనులు చేపట్టాలని కోరారు. 2011లో కౌలు రైతులు సాధించుకున్న 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు రద్దు చేసిందన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 20వేల కౌలు రైతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. ఇకపోతే రైతాంగానికి అవసరమైన విత్తనాలు, పురుగు మందులు, ఎరువులను సబ్సిడీ కింద రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కౌలు రైతుసంఘం నాయకులు జ్ఞానమూర్తి, సీనప్ప, మురళి, ప్రభాకర్, వన్నూరుస్వామి, మారెన్న, మల్లి, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న బాలరంగయ్య, రంగారెడ్డి

ఇసుక పాలసీతో రాష్ట్ర ప్రగతికి బాటలు

టిడిపి అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానం అమలు ఆంధ్రప్రదేశ్ ప్రగతికి బాటలుగా నిలుస్తుందని టిడిపి అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ తెలిపారు. సోమవారం టిడిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా ప్రకటించిన ఉచిత ఇసుక పాలసీ అమలు చేసి హామీ నిలుపుకున్నారని తెలిపారు. దీంతో పేదల సొంతింటికి కల నెరవేరబోతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి బాధ్యతలు తీసుకున్న నెల రోజుల్లోనే ఐదు హామీలతో పాటు ఉచిత ఇసుక పాలసీ అమలు చేస్తూ 43 జీవో జారీ చేశారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం ఇసుక మాఫియాతో ఇసుక కుంభకోణం ద్వారానే రూ. 50 వేల కోట్లకు పైగా కొల్లగొట్టారని మండిపడ్డారు. వైసీపీ నేతలు మింగేసిన ఇసుకతో పది లక్షలకు పైగా ఇళ్లు కట్టొచ్చంటే వారి అవినీతి ఏ స్థాయిలో జరిగిందనేది ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

10న డిఆర్ఎం కార్యాలయం ఎదుట ధర్నా

గుంతకల్లు : పట్టణంలోని రైల్వే ప్రాంతాల్లో రహదారులు లేకుండా నిర్మించిన గోడలను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న డిఆర్ఎం కార్యాలయం ఎదుట సిపిఎం, పట్టణ పౌరుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని వృత్తిదారుల సంఘం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సోమవారం మస్తాన్ పేట, బెంచికొట్టాల, పోర్టర్‌లైన్ పరిసర ప్రాంతాల్లో సిపిఎం నాయకులు పర్యటించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే అధికారులు అనేక కారణాలు చూపుతూ మూసివేసిన రహదారులతో రైల్వే ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రహదారులను మరలా వినియోగంలోకి తెచ్చేందుకు చేపట్టనున్న ధర్నాకు ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పౌరుల సంఘం నాయకులు మారుతీప్రసాద్, సిఐటియు నాయకులు సాకే నాగరాజు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు వైటి చెరువు రమేష్, మస్తాన్‌పేట ప్రాంతవాసులు తదితరులు పాల్గొన్నారు.

In The Court of The 1st Addl.Junior Civil Judge:Ananthapuramu
O.S.No:317/2018

Between:
G.Shabana Begum @ Khaji Shabana Bhanu and others ...**Plaintiffs**
And
S.Vasundhara and others ...**Defendants**

Notice to Defendant No:D11,D14,D20,D25, D30,D31,D43,D45,D51,D52,D56,D57,D60,D61,D64,D65,D69,D76,D77,D81,D82, D83,D86,D88,D89 and D92

D11:M.Kiran Kumar S/o M.Lakshmana Rao, D.No.18-296-RA-59, Nirmalananda Nagar, Anantapuramu,
D14:L.Nagamani Bai W/o L.Viswanatha Rao, Vasudeva Naidu street, Bellary Town & District C/o K.Anwar Hussain, S/o K.Peera Sab, D.No.13-2-410, Sreenivasa Nagar, Anantapuramu Town & District,
D20:S.Masthan S/o Late S.Abdul Vahab, YSR Colony, Kakkalapalli Panchayat, Anantapuramu Rural & Mandal,
D25:Samshad Begum W/o G.S.Saleem Basha, R/at D.No.7-514, Rahamath Nagar, Anantapuramu Town & District,
D30:S.T.Noorjahan W/o S.T.Sanavulla, D.No.4-1941 Papampeta (V), Anantapuramu rural
D31:P.A.Basheer S/o Mohammad Ibrahim Sab, Hospet town, Bellary District. C/o K.Anwar Hussain S/o K.Peeran Sab, D.No.13-2-240, Sreenivasa Nagar, Anantapuramu,
D43:S.Ghouseeya Begum W/o S.Subhan, Muslim, D.N0.16-353, Umanagar, Anantapuramu Town,
D45:S.Mahabunni W/o Shaik Nabi Rasool, Coolie, D.N0.4-1-882, Azad Nagar, Anantapuramu Town,
D51:S.Ghousiya W/o S.Chand Basha, D.No.13-77-27 Kamala Nagar, Anantapuramu
D52:S.Aiesha Bee W/o Shaik Abdul Vahab, Kakkalapalli colony Anantapuramu Rural and Mandal,
D56:M.Mabhuni W/o M.Shakshavali, D.No.3-33, Ganesh Nagar, Papampeta (V), Anantapuramu District.
D57:S.Anwar Hussain S/o S.Ahammad Rasool, Coolie, D.No.6-888-A, Azad Nagar, Anantapuramu,
D60:P.Yaseen S/o Hussain Sab, D.No.1-1-15, Market Veedhi, Uravakonda (V) & (M), Anantapuramu District,
D61:S.Jamruth W/o Shaik Ali, R/at Balanagar, Rangareddy Dist. C/o Anwar Hussain S/o K.Peera Sab, D.No.13-2-410, Sreenivasa Nagar, Anantapuramu,
D64:S.Basha S/o S.vali Sab, R.S. Kothapalli (V), Veupuri Kota (M) Chittoor District,
D65:Sofia Bee W/o Sikandar, Bellary town Care of Kammur Anwar Hussain S/o K.Peera Sab, D.No.13-2-410, Sreenivasa Nagar, Anantapuramu District,
D69:S.Rasheed Ahmed S/0 Late Sarahim Sab, R/at D.No.4-2-25, M.G.Back side Anantapuramu Town & District,
D76:S.Shajahaan W/o Noor Mohammad, R/at D.No.6-426, Azad Nagar, Anantapuramu Town & District,
D77: T.Shameem W/o T.Amanulla, R/at D.No.4-1995, Papampeta Village, Anantapuramu Town & District.
D81:K.K.Mohajebeen W/o K.M.Noorul Haq, D.No.12-1-651, Ashok Nagar, Anantapuramu,
D82:M.Yunoos S/o Hydervali, R/at Bagalakota District. Karnataka State. D.No.13-2-410, Sreenivasa Nagar, Anantapuramu District. C/o K.Anwar Hussain, S/o K.Peera Sab,
D83:R.Abdul Sattar S/o Late R.Imam Sab, D.No.1-483, Urban Colony, Penukonda Town and Mandal, Anantapuramu District,
D86:S.M.Vajeer S/o S.Mohammad Shafi, R/at Bombay, C/o D.No.13-2-410, Sreenivasa Nagar, Anantapuramu District. C/o K.Anwar Hussain, S/o K.Peera Sab,
D88:Syed Haseena W/o S.Ameer basha, R/at D.No.11-463, Rachappa Bavi Street, Kalyandurgam Town, Anantapuramu District,
D89:Patan Asiya Begum, W/o P.Rawoof Khan D.No.11-2-302, Naik Nagar, Anantapuramu Town,
D92:S.Mahaboob Basha S/o S.Jafar Sab, D.No.9-255, YSR Colony, Anantapuramu Rural (M) & District,

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 30/07/2024 వ తేది ఉదయం 10:30 గంIIలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
N.P.SREENIVASULU Advocate,
Anantapuramu, Cell:9440753607

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

పద్మశ్రీ ఖాదర్‌వలి

ప్రజాశక్తి-అనంతపురం

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పద్మశ్రీ డాక్టర్ ఖాదర్‌వలి అన్నారు. సోమావరం స్థానిక కురుగుంటలోని మహిళా రైతుల సామూహిక వ్యవసాయ క్షేత్రంలో రెడ్స్ సంస్థ వ్యవస్థాపకురాలు భానుజా ఆధ్వర్యంలో 'డయాబెటిక్ ఫ్రీ విలేజ్' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది నిరాదరణ గురైన మహిళల్లో ఆత్మస్థైర్యం నింపి ఒక గ్రామాన్ని పూర్తిస్థాయి ఆర్గానిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలు, చిరుధాన్యాల విలువను గుర్తించి ఆహార పోషకాలను పొందడానికి చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం అనంతరం రైతులకు చిరుధాన్యాలు, కందులు, పెసలు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత సైంటిస్ట్ గంగిరెడ్డి, సీనియర్ సామజిక కార్యకర్త కెవి.రమణ, అనంతపురం ఎడిఎ రవికుమార్, అనంతపురం, సత్యసాయి జిల్లాల రైతులు, మహిళా రైతులు, కౌలు రైతులు, రైతు ఆత్మహత్య కుటుంబాల ఒంటరి మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న అతిథులు

నాసిరకం విత్తనాలు విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి-గుత్తి

దుకాణదారులు నాసిరకమైన ఎరువులు, విత్తనాలను విక్రయిస్తే చర్యలు తప్పవని వ్యవసాయ సహాయ సంచాలకులు భాస్కరయ్య హెచ్చరించారు. నాసిరకం ఎరువులు, విత్తనాలను అరికట్టేందుకు ఎపి వ్యవసాయ శాఖ రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీ బృందాలను నియమించారు. ఇందులో భాగంగా గుత్తి, గుంతకల్లు వ్యవసాయ డివిజన్ల పరిధిలో ఎడిఎ భాస్కరయ్య నేతృత్వంలో విజిలెన్స్ అధికారులు, స్థానిక వ్యవసాయ శాఖ బృందాలు కలిసి సోమవారం ఫర్టిలైజర్స్ షాపుల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎడిఎ భాస్కరయ్య మాట్లాడుతూ గుత్తి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాప్‌లో తనిఖీలు చేశామన్నారు. ఇందులో రూ.6,32404 విలువజేసే 1010 లీటర్ల పురుగు మందులకు సరైన డాక్యుమెంట్లు లేకపోవడంతో విక్రయాలు జరగకుండా ఆదేశాలను జారీ చేశామన్నారు. పురుగుల మందు నాణ్యత కోసం నాలుగు శాంపిళ్లను ప్రయోగశాలకు పంపించామన్నారు. ఎరువులు, పురుగుల మందులను నిర్ణీత ధరలకే రైతులకు దుకాణాదారులు విక్రయించాలని ఆదేశించామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే దుకాణదారులపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుత్తి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.వెంకటరాముడు, సాంకేతిక సహాయకులు వెంకట కుమార్, బాలునాయక్, మండల వ్యవసాయ అధికారి ముస్తాక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

వైసిపి జిల్లా కార్యాలయంలో కేక్ కోస్తున్న నాయకులు

వైఎస్ఆర్‌కు నివాళి

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

తెలుగు ప్రజల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు. వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తన పాలనలోనే దేశంలో సంక్షేమ విప్లవం తీసుకువచ్చిన వ్యక్తిగా పేదవాడి గుండె చప్పుడు విన్న నేతగా మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి నిలిచిపోయారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ముస్లిములకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత రాజశేఖరరెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి, విజయ భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మరపురాని మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైసీపీ సీనియర్ నేత అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకుని నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయం, జెడ్పీ ఎదురుగా ఉన్న వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలు వైఎస్ఆర్ జయంతిని ఘనంగా జరుపుకుంటున్నారన్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షించిన నాయకుడు వైఎస్ఆర్ అని కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారన్నారు.

బెలుగుప్ప మండల కేంద్రంలోని బస్‌షెల్టర్ వద్ద ఉన్న వైఎస్ విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కోసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న, నాయకులు దుద్దేకుంట రామాంజనేయులు, బి.శివలింగప్ప, నక్కలపల్లి సర్పంచి రామిరెడ్డి, రమినేపల్లి రమేష్, రుద్రానంద, శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్, ఎంపిటిసి వీర బొమ్మన్న, నాగేంద్ర, శ్రీనివాస్‌నాయక్, పూల ప్రసాద్, రాము, అనిల్, ధనుంజయ, గోవింద్‌రెడ్డి, నరిగన్న, ముత్యాలరెడ్డి, నరసింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంతోపాటు విడపనకల్ వజ్రకరూరు మండల కేంద్రాల్లో వైఎస్ఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి తనయుడు భీమ్‌రెడ్డి, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వై.మధుసూదన్‌రెడ్డి వేర్వేరుగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ బసన్న, జడ్పిటిసి హనుమంతు, ఎంపిపి కరణం పుష్పావతి భీమిరెడ్డి, విడపనకల్ వైసిపి సీనియర్ నాయకులు భరత్‌రెడ్డి, భీమిరెడ్డి, నాయకులు భీమరావు, గాజుల చిన్న వెంకటేష్, సుంకన్న, నాగేంద్ర, దేశాయి సిద్ధార్థ, గిరిబాబు, రమేష్, హంపయ్య, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైఎస్ జయంతిని పురస్కరించుకుని సోమవారం పుట్లూరు మండల కేంద్రంలోని విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆసుపత్రిలో బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

దివంగత సిఎం వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం పామిడి పట్టణంలోని విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కోసం పంచిపెట్టారు. తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జోజోడే కుమార్, సునీల్ రెడ్డి, బొల్లు వెంకట్రామిరెడ్డి, పార్వతీస్‌రెడ్డి, శివారెడ్డి, కొత్తపల్లి సూర్యనారాయణరెడ్డి, బొట్టు రామచంద్ర, సూరి, వీర, సుంకన్న, వినోద్, శివ రాథోడ్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నార్పల : మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో వైఎస్ఆర్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో వైసిపి సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణరెడ్డి, గవ్వల శ్రీరాములు, శివయ్య, గోపాల్, భాస్కర్‌నాయుడు, ప్రవీణ్, సాయి కృష్ణ, రఘునాథరెడ్డి, మిద్దె కుళ్లాయప్ప, లోకనాథ్‌రెడ్డి, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గంలోని మాజీ ఎంపీ తలారి రంగయ్య నివాసం నుంచి స్థానిక వైఎస్ఆర్ పార్క్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర యువజన కార్యదర్శి గొల్ల సూరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో నాయకులు ఉమామహేశ్వరనాయుడు, బోయ తిప్పేస్వామి, జడ్పిటిసి బొమ్మన్న, ఎంపిపి పార్వతమ్మ, మున్సిపల్ ఛైర్మన్ రాజ్‌కుమార్, వైస్ ఛైర్మన్ ఫణీంద్ర, మండల కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప, గౌని ఉపేంద్రరెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మీ బజార్‌ని వైఎస్ఆర్ విగ్రహానికి, బళ్లారిరోడ్డులోని వారపు సంత మైదానం వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో హమాలీలను ఏర్పాటు చేయాలి

పుట్లూరు : మండలం వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రభుత్వ రేషన్ దుకాణాల్లో హమాలీలను ఏర్పాటు చేయాలని పలువురు హమాలీలు కోరారు. ఈమేరకు సోమవారం స్థానిక కార్యాలయంలో తహశీల్దార్ మల్లికార్జునస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ లీడర్లు పెద్దబాల నర్సింహులు, నాగమునేంద్ర, శివ, చిన్న బాలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ

పుట్లూరు : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 250 మంది విద్యార్థులకు నాయకులపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం పెన్నులు, పెన్సిళ్లు, విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ చదువుకునే పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో మంచిదన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు.

విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం

CHANGE OF NAME

I, NITTURU RAJIYABI (Old Name) W/o NITTURU CHAND BASHA residing at #7/299, Nandmuri Nagar, Kakkalapalli Colony, Anantapur-515004, Anantapur (Dist.), AP. Changing my name from NITTURU RAJIYABI to **NITTURU RAJEYABI** (New Name). Hence for, I am being called as **NITTURU RAJEYABI** for all purposes.

In The Court of The Prl.District Judge:Ananthapuramu
E.P.No:20/2024 in Arb.Reference No:502/2022

Between:
M/s Manappuram Finance Limited, Ananthapuramu Rep by its Area Head Mr. Chikkanna.L ...**Petitioner/D.Hr**
And
Shekanna Gari Veeresh and another ...**Respondants/J.Drs**

J.Dr No:2 కిOrder 21 Rule 54 CPCNotice

J.Dr No:2:Harijana Sekhappa S/o G.Harijana Mareppa, Mylapuram, Near Govt School (Back Side), Bommanahal Kolagonahalli, Ananthapuramu Dist.

డిక్రీ హోల్డరుకు రావలసిన E.P.మొత్తము వసూలు చేయుటకు గాను E.P. లోని షెడ్యూలు ఆస్తిని జప్తు చేసి యున్నారు. సదరు E.P.వేలము షరతులు నిర్ణయించుటకు మీ హాజరు నిమిత్తం 12/07/2024 వ తేదికి వాయిదా వేసి యున్నారు. అందుకు మీకు ఆక్షేపణలున్న యెడల సదరు దినము 10:30 గంIIలకు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టు యందు హాజరు కాలెను. లేని యెడల మీ పరోక్షమందు పై అర్జీని విచారించి తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
R.RAMA KUMAR, K.NAGARAJU
Advocates, Anantapuramu

కుష్టువ్యాధిని సమూలంగా నిర్మూలించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లాలో కుష్టువ్యాధిపై ఉన్న అపోహల గురించి ప్రజలకు అవగాహన కల్పించి. కుష్ఠ వ్యాధి సోకినా ప్రతి వ్యక్తిని గుర్తించి చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత వైద్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ భవన్‌లో కుష్ఠ వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాగి ఉన్న కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో జులై 18 నుంచి ఆగస్టు 2వతేదీ వరకూ 15రోజులపాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రతి ఇంటింటికీ వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. సర్వేలు కుష్టువ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వైద్య సౌకర్యాలు అందించాలన్నారు. కుష్టువ్యాధి లక్షణాలను ప్రాథమిక ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవలు అందిస్తే ఆరు మాసాల్లో పూర్తిగా నయమవుతుందన్నారు. జిల్లాలోని ప్రతి వ్యక్తినీ కుష్ఠ వ్యాధి పరీక్షలు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పిల్లలకు వైద్య పరీక్షలు చేయాలన్నారు. అలాగే సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో కుష్ఠ వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించే కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ అధికారి మైకోమ్ నదియాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఇబి.దేవి, జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ జిల్లా అధికారి అనుపమ జేమ్స్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున అధికారులు

ఉచిత ఇసుక పాలసీపై టిడిపి సంబరాలు

ప్రజాశక్తి-వజ్రకరూరు

ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని అమలులోకి తీసుకురావడంతో సోమవారం టిడిపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా స్థానిక టిడిపి కార్యాలయం నుంచి టవర్‌క్లాక్ వరకూ ర్యాలీగా వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానం వల్ల అనేక రంగాల ప్రజలు ఎంతో ఆర్థిక అభివృద్ధి సాధిస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు.

బెలుగుప్ప : రాష్ట్రంలో ఉచితంగా ఇసుకను అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకోవడం పేదలకు ఒక వరం లాంటిదని మండల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఉచిత ఇసుక పాలసీని హర్షిస్తూ మండల కేంద్రంలోని టీ సర్కిల్‌లో సోమవారం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి బి.మల్లికార్జున, నాయకులు తగ్గుపర్తి రాజన్న, ఆవులన్న సర్పంచి రామ్మోహన్‌చౌదరి, దేవప్ప, వడ్డే తిమ్మప్ప, నారాయణస్వామి, ఎర్రిస్వామి, మల్లికార్జున, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం కలెక్టరేట్ : ఉచిత ఇసుక విధానం తీసుకురావడం పేదలకు వరంలా మారిందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన కొత్త ఇసుక పాలసీపైన హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలను అమలు చేసి చేతల ప్రభుత్వంగా చరిత్రను తిరగరాస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నారని అందుకు నియోజకవర్గం ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం ఇసుక మాఫియాను నడిపిందని, విచారణ జరిపి కుంభ కోణం సొమ్మును కక్కింస్తామన్నారు. ఇసుక అక్రమంగా ఎవరైనా తరలిస్తే చర్యలు తప్పవన్నారు.

బుక్కరాయసముద్రం : రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీ విధానంపై ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉచిత ఇసుక పాలసీతో రాష్ట్ర ప్రగతికి బాటపడుతాయన్నారు. ముఖ్యంగా పేదల సొంతింటి కల నెరవేరుతుందన్నారు. భవన నిర్మాణాలు ఊపందుకుని కార్మికులకు ఉపాధి లభిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు అధికారంలోకి వచ్చి నెల రోజుల్లోపే అమలులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు.

జలధి కట్ట నిర్మాణ పనులు ప్రారంభం

గుత్తి : పట్టణంలోని పీర్ల బావి వద్ద జలధి కట్ట నిర్మాణం పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. మొహర్రం పండుగను పురస్కరించుకుని జలధి వెళ్లే రోజు పీర్లస్వాముల కోసం జలధి కట్టను నిర్మించేందుకు టిడిపి నాయకులు పనులను ప్రారంభించారు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం హామీ మేరకు కట్టను నిర్మిస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. కట్ట నిర్మాణంతో పీర్ల చావడి ముజావర్లు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోనంకి కృష్ణ, కోట పవన్, తదితరులు పాల్గొన్నారు.

డెంగీ ప్రచార గోడ పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, మలేరియా అధికారి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో డెంగీ వ్యతిరేక మాసోత్సవ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ డెంగీ వ్యాధిపై పట్టణ, గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేసేందుకు గోడపత్రికల ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైకో నదియాదేవి, జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఇబి.దేవి, జిల్లా మలేరియా అధికారి ఓబులు, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



డెంగీ నివారణ పోస్టర్లను విడుదల చేస్తున అధికారులు

బహిరంగ ప్రకటన

కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయము, శ్రీ ఉండబండ వీరభద్రస్వామి దేవస్థానము, పాల్తూరు గ్రామము, విడపనకలు మండలం, అనంతపురం జిల్లా

పై దేవస్థానము నందు 2024 సంవత్సరముల ఆగష్టు నెల యందు జరుగు శ్రావణమాసము బ్రహోత్సవముల సందర్భముగా ఈ క్రింది తెలిపిన పనులకు గాను కొటేషన్లను ఆహ్వానించడమైనది. (1) దేవస్థానము సత్రములు, కాంపౌండు వాల్, రూములు మొదలగు వాటికి సున్నము పూతలు వేయుటకు సున్నము తదితర వాటిని సప్లయ్ చేయుటకు (2) సున్నము పూతలు వేయుటకు కూలీలు (3) పెయింటింగ్స్ విమాన గోపురములు, సాలహారము తదితర వాటికి పెయింటింగ్స్ సప్లయ్ చేయుటకు గాను (4) పెయింటింగ్స్ వేయుటకు కూలీలు, (5) దేవాలయ ఆలయ ఆవరణములో ఉన్న 8 వసతి గదులకు డిస్టంబరు మరియు ఎమల్షన్ పెయింట్స్ వేయటకు మరియు లేబరు కూలీలకు (6) దేవాలయ పరిసర ప్రాంతాలు మరియు ఉత్సవము తిరుగు రస్తా ఎదురుగా ఉన్న బసవన్న గుడి వరకు జెసిబితో క్లీనింగు చేయటకు (7) శ్రావణమాసంలో దేవాలయం వద్ద పనిచేయుటకు లేబరు కూలీలు. పై తెలిపిన పనులకు ఆసక్తి గలవారు తమ కొటేషన్లను ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోపల పంపవలసినదిగా కోరడమైనది.

సం/-యస్.రమేష్ బాబు
కార్యనిర్వహణాధికారి

బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం

ప్రజాశక్తి-వజ్రకరూరు

విద్యార్థులందరూ క్రమశిక్షణతో మెలిగి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ఎస్‌వైఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు అరుణ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఆర్ఎస్‌వైఎఫ్ ఆధ్వర్యంలో ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమ్మాయిల భద్రత, ర్యాగింగ్, మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమ్మాయిలకు భద్రత తక్కువైందన్నారు. చట్టాలు ఎంత కఠినంగా రూపొందించినా ఎక్కడ చూసినా ఏదో ఒక మూల అమ్మాయిలపై అత్యాచారాలు, అపహరణ జరుగుతూనే ఉన్నాయని వాపోయారు. కావున తరగతిలో ఉన్న అమ్మాయిలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తోటి విద్యార్థులను ర్యాగింగ్ అనే భూతం పేరుతో వేధించడం సరికాదన్నారు. తోటి వారితో స్నేహంతో స్నేహంగా మెలగాలన్నారు. అలీఆగే దేశాన్ని, యువతను పట్టిపీడిస్తున్న మరోఅతి పెద్ద భూతం మాదకద్రవ్యాలు అన్నారు. మాదకద్రవ్యాలను తీసుకోవడం వల్ల మన శరీరం పూర్తిగా క్షీణించిపోవడమే కాకుండా ఆరోగ్యం చెడిపోతుందన్నారు. కావున యువత మాదకద్రవ్యాలను పూర్తిగా నిషేధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కో కన్వీనర్ భీమేష్, నాయకులు ఎర్రిస్వామి, మురళి, చరణ్, రాగూర్, తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని వినతి

పామిడి : పట్టణంలోని 8వ వార్డులో నెలకొన్న డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. సోమవారం పట్టణంలోని 8వ వార్డులో మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరి, వార్డు అధ్యక్షుడు గంపమలయ్య వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా డ్రెయినేజీ సమస్య పరిష్కరించాలని స్థానికులో కోరగా సమస్యలను ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ బొమ్మా మోహన్, అప్పన్నగారి కుమార్, నల్లబోతుల శీన, వెంకటేష్ చౌదరి, శ్రీరాములు, వెంకటరమణ, తిమ్మప్ప, షేక్షావలి, రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

10న కలెక్టరేట్ ఎదుట ధర్నా

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

నార్పల : ఈనెల 10వ తేదీ కలెక్టరేట ఎదుట నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు బాలాజీనాయక్ పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవరం మండల కేంద్రంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30ఏళ్లుగా స్వీపర్లు, ఎలక్ట్రీషన్, వాటర్‌మెన్, అటెండర్లుగా చాలామంది తక్కువ వేతనాలతో పని చేస్తున్నారన్నారు. వారందరికీ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండలాధ్యక్షులు కడపల నారాయణస్వామి, కార్యదర్శి శ్రీనివాసులు, రాజారెడ్డి, గాజుల లక్ష్మీనారాయణ, రమేష్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన సాంబశివారెడ్డి

శింగనమల : వైసిపి అధినేత వైఎస్.జగన్‌ను ఆ పార్టీ నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు కలిశారు. సోమవారం వైఎస్ఆర్ జయంతి సందర్భంగా పులివెందులలో జగన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలు, కార్యకర్తల ఇబ్బందులపై జగన్‌తో చర్చించారు. ఏ సమస్య వచ్చినా కార్యకర్తలకు అండగా నిలవాలని జగన్ సూచించినట్లు సాంబశివారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!

ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి
(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ